విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492


www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 19 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-



# భువనగిరి కోట చరిత్ర



భువనగిరి కొండ ట్రెక్కింగ్‌కు కేరాఫ్‌గా మారింది. 500 అడుగుల ఎత్తులో 40 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ప్రదేశం పర్వతారోహణకు ఎంతో అనువుగా ఉంటోంది. ఈ కొండపైకి చేరుకోవడానికి దాదాపు గంట సమయం పడుతుంది.

## భువనగిరి కోట చరిత్ర

**భువనగిరి కోట** యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి పట్టణంలో ఉంది. హైదరాబాద్ నగరానికి 47 కిలోమీటర్ల దూరంలో ఏకశిల రాతి గుట్టపై నిర్మించిన ప్రాచీన భువనగిరి కోటఅనేక పోరాటాలకు, చారిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న భువనగిరి కోట చెక్కు చెదరని నిర్మాణంగా సాక్షత్కరిస్తోంది. 610 మీటర్ల ఎత్తులోని కొండపై ఈ కోట కోట లోపలి ప్రాంగణంలో గుర్రాల కోసం కొట్టాలు, ధాన్యాన్ని నిలువచేయడానికి ధాన్యాగారాలు, సైనికుల కోసం సైనికాగారాలు ఉన్నాయి. రాజ భవనాల క్రింద శిలాగర్భంలో అనేక రహస్య మార్గాలున్నాయని, అవి ఎక్కడికి వెళ్తాయో అంతుచిక్కడంలేదని చెబుతారు. అంతఃపురం పరిసరాల్లో నీళ్ళను నిల్వ చేసుకునే రాతి తొట్టెలు, చాళుక్యుల శిల్పరీతిని ప్రతిబింబించే రాజప్రాసాదాలు, పుష్పాలంకరణలు, కాకతీయ శైలిలో అనేక శిల్పా కళాకృతులు చెక్కబడ్డాయి. కోటకు సమీపంలో ఒక శివాలయం, నల్లని నంది విగ్రహం, కొండ కింద పచ్చలకట్ల సోమేశ్వరుడు, బమ్మదేవర ఆలయం, ఒక మఠం ఉన్నాయి.

**చరిత్ర :-** భువనగిరి, తెలంగాణ రాష్ట్రములోని నల్గొండ జిల్లాకు చెందిన ఒక మండలం. భువనగిరి ఒక ముఖ్య పటణం. భువనగిరిలో ఉన్న కోట శానికి కాకతీయుల కాలంలో మిక్కిలి ప్రసిద్ధి చెందినది. ఈ కోట పశ్చిమ చాళుక్య వంశానికి చెందిన పాలకుడైన త్రిభువన మల్ల విక్రమదిత్య (ఆరవ) చే ఏకశిలారాతి అతని పేరు మీదుగా దీనికి త్రిభువనగిరి అని పేరు వచ్చింది.ఈ పేరు క్రమంగా భువనగిరి అయ్యింది. ఇదొక కథనం.

ఇది 3 వేల ఏళ్ళకు ముందే నిర్మించబడిందని, కోట నిర్మించాడానికి ముందే ఈ ప్రాంతంలో మానవ ఆవాస మధ్యరాతియుగం నాటి మానవ నివాస జాడలు, నవీన శిలాయుగం నాటి మానవ ఆవాసాలు కనుగొనబడ్డాయి. మధ్యపాతరాతియుగం నాటి బొరిగెలు, బాణాలు, రాతి గొడ్డళ్లు, కత్తులు, సమాధులు మొదలైనవి కూడా బయటపడ్డాయి. భువనగిరి కోట కొంతకాలం కుతుబ్ షాహీల పరిపాలనలో కూడా ఉంది. 1687లో మొఘలులు గోల్కొండను కల్లు గీత కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న 1708లో ఓరుగల్లును గెలుచుకుని తరువాత భువనగిరిని తన ఆధీనంలోకి తీసుకున్నాడు.





శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
భువనగిరి MP అభ్యర్థి 2024

